PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 28-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 116 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## మా అయ్య మొగోడు..
## తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్



కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. పేజి 2లో

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

## అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము



భారత క్రికెట్ యువ సంచలనం

### వైభవ్ సూర్యవంశీ

రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం పేజి 2లో




న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. పేజి 2లో

## వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు భక్తులు వేములవాడ రాజన్నకు కోడె మొక్కులతో పాటు వివిధ ఆర్జిత సేవల మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి తోడు వరుస సెలవులు రావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కలు చెల్లించుకొని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు, పట్నం మొక్కులు చెల్లించారు. పేజి 2లో

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి




- బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి
- నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి

# మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,డిసెంబర్ 26: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి
సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది



### గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు
### కెఇఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది
### మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా

బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన యువతి




నర్సీపట్నం అర్బన్: అనకాపల్లి జిల్లా నాతవరం పోలీసులు శుక్రవారం గంజాయి ముఠాని అరెస్టు చేశారు. కేసు వివరాలను నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వివరించారు. నిందితుల నుంచి 74 కిలోల గంజాయి, కారు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ.33 లక్షలు ఉంటుందని తెలిపారు. పేజి 2లో

## కారును ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ముగ్గురి మృతి




గుంటూరు రూరల్: ఆగి ఉన్న కారును ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా నల్లపాడు స్టేషన్ పరిధి అంకిరెడ్డిపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులను తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన సుశీల(64), వెంకయ్య(70), మహేశ్(28)గా గుర్తించారు. తిరుపతి నుంచి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలను నల్లపాడు పోలీసులు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ఆరా మస్తాన్‌ను రెండోసారి విచారించిన సిట్



ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సాక్షి ఆరా మస్తాన్ సిట్ విచారణ ముగిసింది. రెండున్నర గంటల పాటు మస్తాన్‌ను విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు రెండో సారి ఆయన స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు. పేజి 2లో



# గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణి

**- కొత్త యువ సర్పంచ్ మైదం రాకేష్..**



**నమస్తే ఇందూర్ నర్సంపేట ప్రతినిధి కూస సుదర్శన్**
చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో నూతన యువ సర్పంచ్ మైదం రాకేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి గొర్రెలకు మేకలకు ఉచితముగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి సీప్ సొసైటీ చైర్మన్ సిద్ధన రాజు ఉప్పరపల్లి పివిసి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మల్లారెడ్డి మరియు గొర్రెల పెంపకదారులు గోపాలమిత్ర కల్లెపు ప్రసాద్ రైతులు పాల్గొనడం జరిగినది.

# రోడ్డు ప్రమాదంలో బైకిస్టు మృతి

**సంగారెడ్డి జిల్లా/చౌటకూర్ మండలం/నమస్తే ఇందూర్/డిసెంబర్ 26. కె. ఆలయ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



జాతీయ రహదారి 161పై శివంపేట శివారులో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఇస్నాపూర్ నుంచి నిజాంసాగర్ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బైకిస్టు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మ ృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పొగమంచు ముంచుకొస్తుంది వాహనాదారులు తస్మా జాగ్రత్త..!

**-కోహిర్ సబ్- ఇన్స్పెక్టర్ నరేష్.**

**జహీరాబాద్/కోహిర్/డిసెంబర్ 26(నమస్తే ఇందూర్ జహీరాబాద్ ఇంచార్జి అనిల్ కుమార్):-**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలో గత పది రోజులుగా అత్యల్ప ఉష్ో?గ్రతలు 5 డిగ్రీలకు పడిపోవడంతో పొగమంచు తీవ్రంగా కురుస్తోంది. ఈ సందరరేగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అత్యల్ప ఉష్ో?గ్రత నమోదు కావడం చేత పొగమంచు ముంచుకొస్తుంది వాహనాదారులు తస్మా జాగ్రత్త..! అని ఉదయం ప్రయాణాలు కొనసాగించొద్దని అత్యవసరమైతే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీసుకోవలసిన జాగ్రత్తలు. -స్వెటర్, చేతులకు బ్లౌజెస్, కాళ్లకు షూస్ ధరించాలి. -వాహనదారులు వేగం తగ్గించి. -హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. -ముఖ్యంగా రాంగ్ రూట్ ప్రయాణాలు ప్రయాణించకూడదు. -ట్రిపుల్ రైడింగ్, మద్యాన్ని సేవించి వాహనాన్ని నడుపరాదు అని హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం: చుక్కారాములు

**సంగారెడ్డి జిల్లా/నమస్తే ఇందూర్/డిసెంబర్ 26. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కారాములు అన్నారు. సంగారెడ్డిలో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్ చట్టాల ద్వారా కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. పేదలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు

# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి:



మొదటి పేజీ తరువాయి
వాటి ద్వారా చైతన్యం తెచ్చిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు.

**2047 నాటికి ప్రపంచశక్తిగా భారత్**
"మన దేశంలో నాలెడ్జ్‌కు కొదవలేదు. దేశాభివృద్ధిలో అనేక రంగాలు మిళితమై ఉన్నాయి. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చింది"అని సీఎం పేర్కొన్నారు.

**బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్**
దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బడ్జెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం"అని జితేంద్రసింగ్ తెలిపారు.

**క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది: మోహన్ భాగవత్**
ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. "సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందుకెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం" అని మోహన్ భాగవత్ అన్నారు.

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి
విజయవాడ,డిసెంబర్ 26: విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తే అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

# భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

మొదటి పేజీ తరువాయి
ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరపు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరపున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్-19 ఆసియా కప్-2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లోనూ వైభవ్ దుమ్ములేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు. ఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. బాల్ పురస్కార్‌ను 5-18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

మొదటి పేజీ తరువాయి
ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరపున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరపున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన యువతి

మొదటి పేజీ తరువాయి
అరెస్ట్ అయిన వారిలో బీటెక్ చదువుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి మానేసిన విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మాడుగులపేట గ్రామానికి చెందిన గాది రేణుకగా పోలీసులు గుర్తించారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన సూర్య కాళిదాసు మదన్ కుమార్, ముత్తు, రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన పడ్డారి ప్రసాద్, పాడేరు మండలం గుత్తలతపుట్టుకు చెందిన అండెంగుల రవికుమార్, చింతపల్లి మండలం లోతుగడ్డ జంక్షన్‌కు చెందిన లలిత కుమారి, జీకేమండలం పెదవలస గ్రామానికి చెందిన పొన్నగంటి మణికుమారి ఉన్నారు. నాతవరం ఎస్సై తారకేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు.

# జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతి
- సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు



మేకార్తి దినపత్రిక డిసెంబర్27 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని సిద్దిపేట జిల్లా టియుడబ్ల్యూజే %౧% 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా బాధ్యులు గందె నాగరాజు, నాయకులు నిమ్మ అశోక్ గజ్వేల్ ఇంచార్జ్ నవీన్, హుస్నాబాద్ నాయకులు కళాచందర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో.. అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కట్ట నవీన్ సంపత్ పోతుల మల్లేష్ కర్ణాకర్ శ్రీనివాస్ సంపత్ పోతుల రంజిత్ కుమార్ తదితర సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వెంటనే మున్సిపల్ ఎన్నికలు -రేవంత్ దూకుడు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ దినపత్రిక

పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలపై దృష్టి పెట్టింది. గ్రేటర్ హైదరాబాద్ పాలకవర్గం ముగిసిపోయే నాటికి మొత్తం ఇతర మున్సిపల్ సహా..గ్రేటర్ పాలక వర్గానికీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆలస్యమయ్యే కొద్దీ సమస్యలు వస్తాయని.. నిర్వహించేయాలని నిర్ణయానికి వచ్చినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే అన్ని మున్సిపాల్టీల్లోని కాంగ్రెస్ నేతలకు..ఎన్నికలకు సిద్ధం కావాలని సమాచారం వెళ్లినట్లుగా చెబుతున్నారు.

### మున్సిపాలిటీ కార్యవర్గాల పదవి కాలం ముగిసి ఏడాది

మున్సిపాలిటీల కార్యవర్గాల పదవి కాలం ముగిసి ఏడాది అవుతోంది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. ఫిబ్రవరి వరకూ గ్రేటర్ హైదరాబాద్ పాలకవర్గం గడువు ఉంటుంది. చట్టబద్ధంగా గడువు ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ పరిపాలనాపరమైన కారణాల వల్ల నిర్ణయం తీసుకోలేదు. బీసీ రిజర్వేషన్ల అంశంతో ప్రభుత్వం రాజకీయం చేయడంతో.. ఎన్నికల నిర్వహణ పెండింగ్ పడిపోయింది. ఆ అంశం తేలే అవకాశం లేకపోవడంతో కోర్టు ఉత్తర్వుల ప్రకారం పంచాయతీ ఎన్నికలునిర్వహించారు. ఇప్పుడు అదే పద్దతిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు.

### గతంలో అధికార బీఆర్ఎస్ స్వీప్

తెలంగాణ రాష్ట్రంలో గత మున్సిపల్ ఎన్నికలు జనవరి 2020లో జరిగాయి. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 120 మున్సిపాలిటీలు , 9 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పటి అధికార పార్టీ అయిన భారత్ రాష్ట్ర సమితి క్లీన్ స్వీప్ చేస్తూ దాదాపు 109 మున్సిపాలిటీలను, మొత్తం 9 కార్పొరేషన్లను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. కాంగ్రెస్, బిజెపి , ఎంఐఎం పార్టీలు స్వల్పంగా మున్సిపాలిటీలను దక్కించుకోగలిగాయి. కాంగ్రెస్ పార్టీ 4 మున్సిపాలిటీల్లో మాత్రమే విజయం సాధించింది. బిజెపి ఆమనగల్ , తుక్కుగూడ వంటి 2 మున్సిపాలిటీల్లో జెండా పాతగా, ఎంఐఎం భైంసా , జల్పల్లి మున్సిపాలిటీలను గెలుచుకుంది. 2020లో కొలువుదీరిన ఈ మున్సిపల్ పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం జనవరి 2025 నాటికి ముగియనుంది.

### ఇప్పుడు కాంగ్రెస్ వంతు

ఇప్పుడు అధికారంలో కాంగ్రెస్ ఉంది. సర్పంచ్ ఎన్నికల్లో మంచి ప్రభావం చూపించామని అనుకుంటున్నందున ఇక పట్టణాల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవా తగ్గలేదని నిరూపించాలని అనుకుంటున్నారు. అందుకే మున్సిపల్



ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానున్నాయి. ప్రతిపక్ష బిఆర్ఎస్ తన పాత కోటలను కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు బిజెపి పట్టణ ప్రాంతాల్లో తనకున్న బలాన్ని ఓట్లుగా మలుచుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇంకా ఆలస్యం చేస్తే సమస్యలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే రేవంత్ ఎన్నికలు నిర్వహించేస్తాని నమ్మకంగా .. ఏర్పాట్లు ప్రారంభించుకున్నారు.

# చుట్టుముడుతున్న కేసులు కేసీఆర్ యాక్టివ్ అందుకే

మేకార్తి దినపత్రిక, నవంబర్ ప్రతినిధి

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. పదిహేను రోజుల్లో మూడు బహిరంగసభలు పెడతామని అంటున్నారు. ఇలా చెప్పి వారం అవుతోంది కానీ ఇప్పటి వరకూ ఒక్క బహిరంగసభ తేదీని ఖరారు చేయలేదు. ఎక్కడ పెట్టాలో కూడా నిర్ణయించలేదు. కానీ కేసీఆర్ మాత్రం సమావేశాల పేరుతో హడావుడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అసలు లేని ఇష్యూను తెరపైకి తెచ్చి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కృష్ణా నీటి విషయంలో కొత్తగా ఎలాంటి డెవలప్‌మెంట్స్ లేకపోయినా ఎప్పుడో జరిగిపోయిన వాటితో హడావుడి చేస్తున్నారు. ఇదంతా ఎందుకు అన్న సందేహం చాలా మందికి వస్తున్నా.. సమాధానాలు మాత్రం ఇప్పుడే మెల్లమెల్లగా తెలుస్తున్నాయి.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు

### ఖాయమని ప్రచారం

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ దాదాపుగా పూర్తయిందనుకున్న దశలో తెలంగాణ ప్రభుత్వం అనూహ్యగా సీనియర్ ఐపీఎస్ సజ్జనార్ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటు చేసింది. ఏమీ దొరకక సిట్ ను ఏర్పాటు చేసిందని అనుకున్నారు.కానీ పెద్ద స్థాయి వ్యక్తులను విచారణకు పిలవాలన్నా..అరెస్టులు చేయాలన్నా ఆ స్థాయి అధికారులు ఉండాలన్న ఉద్దేశంతో సజ్జనార్‌కు అవకాశం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఆయన కూడా సీరియస్ గానే ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేసీఆర్, కేటీఆర్ లతో సన్నిహితంగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అలాంటిదేమీ గుర్తుండనట్లుగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ విషయం కేసీఆర్ గుర్తు పట్టేశారని అందుకే ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు.

### నోటీసుల్ని బట్టే బహిరంగ

### సభల తేదీలు?

పదిహేను రోజుల్లో బహిరంగసభలు అని కేసీఆర్ ప్రకటించినప్పటికీ ఆ తేదీలు.. ట్యాపింగ్ కేసులో సిట్ నుంచి వచ్చే నోటీసుల్ని బట్టి ఉంటాయని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డిజిల్లాలకు చెందిన నేతల్ని ఫామ్ హౌస్ కు పిలిపించి మాట్లాడారు కేసీఆర్. కానీ తేదీలను ఖరారు చేయలేదు. 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని అవి అయిపోయాక బహిరంగసభల తేదీలను ఖరారు చేద్దామని చెప్పారు. ఆ లోపే పోలీసుల నోటీసులు వస్తే దానికి తగ్గట్లు బహిరంగసభలు నిర్వహించనున్నారు. తాము జనాల్లోకి వస్తూంటే భయపడి అడ్డుకోవడానికి కేసులు, నోటీసులు అని ఆరోపించడానికి బాగుంటుందని అనుకుంటున్నారు.

### అరెస్టుల భయంతోనే తిట్లందుకుంటున్నారా?

రెండేళ్లుగా కేసీఆర్ పెద్దగా



మాట్లాడలేదు. కానీ ఇప్పుడు ప్రెస్మీట్లు పెట్టి తిట్లందుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా కౌంటర్ ఇస్తే. .. మరింతగా తిడుతున్నారు. ఇది రెచ్చగొట్టే వ్యూహమా లేకపోతే కోపాన్ని కంట్రోల్ చేసుకోలేకపోతున్నారా అన్నది రెండు వర్గాలకే తెలుసు. కానీ రాజకీయం మాత్రం మారిపోయింది. ఇష్టం వచ్చినట్లుగా తిట్టుకుంటున్నారు. దీనికి బ్యాక్ గ్రౌండ్ మాత్రం తెర వెనుక కదులుతున్న కేసుల వ్యవహారమే అనుకోవచ్చు.

# ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎలక్షన్స్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్

ఫిబ్రవరితో గడువు ముగిసిపోనున్న జీహెచ్ఎంసీతో కలిపి మిగతా పట్టణ స్థానిక సంస్థలు అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, అది కూడా విద్యార్థుల పరీక్షల సీజన్ మొదలయ్యేలోగానే ముగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లోని రెండు మున్సిపాలిటీల పాలకవర్గాలకు ఏప్రిల్ వరకు గడువు ఉండడంతో వాటిని మినహాయించనున్న ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా సిద్ధంగా ఉండేందుకు జనవరి రెండోవారం కల్లా ఓటర్ల జాబితా తయారీకి సన్నాహాలు చేస్తున్న ఎన్నికల కమిషన్




# పరేడ్ ను పర్యవేక్షించిన.

- అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీస్ పరేడ్‌ను నిర్వహించడం జరిగింది. అదనపు డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ ఈ పరేడ్‌ను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగినది. పోలీసు శాఖలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి నిరంతర సాధన అవసరమని సూచించారు .లి శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.లి ప్రజలకు చేరువగా ఉంటూ, తక్షణ సహాయం అందించడంలో ముందుండాలని సిబ్బందిని కోరడమైనది.ఈ పరేడ్‌లో సిద్దిపేట 1 వ టౌన్, 2వ టౌన్, 3వ టౌన్ ఇన్స్పెక్టర్, సిద్ధిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, విష్ణు ప్రసాద్ , రాజేష్, ఎస్ఐ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసు: పరారీలో ప్రముఖ హీరోయిన్ సోదరుడు.. పోలీసుల ప్రత్యేక బృందాల వేట




మేకార్తి దినపత్రిక, డిసెంబర్ ప్రతినిధి

హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో టాలీవుడ్, బాలీవుడ్‌లలో గుర్తింపు పొందిన ప్రముఖ హీరోయిన్ సోదరుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతని కోసం ఈగల్ టీం, మాసబ్‌ట్యాంక్ పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు.ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వీ అనే ఇద్దరు వ్యాపారవేత్తలను పోలీసులు అరెస్టు చేయగా, వారి విచారణలో హీరోయిన్ సోదరుడి పాత్ర వెలుగులోకి వచ్చింది. నిందితుడు వీరిద్దరి నుంచి కొకైన్, డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.అరెస్టైన నిందితుల నుంచి మొత్తం 43 గ్రాముల కొకైన్, డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న హీరోయిన్ సోదరుడిని త్వరలోనే పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఈ కేసు సినిమా పరిశ్రమలోనూ కలకలం రేపుతోంది.

# గణిత దినోత్సవ వేడుకలు





మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 27 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లో స్థానిక శ్రీవాణి స్కూల్ లో గణిత శాస్రము కి సంబందించిన ప్రాజెక్ట్ లు విద్యార్థులు సుమారుగా 150 కి పైగా ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమం కి సంబందించి పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకి గణితం పై భయం పోగొట్టాటకు మా పాఠశాలలో ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు ప్రాజెక్ట్ చేసిన ప్రతి విద్యార్థులని అభినందనలు తెలిపారు ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితం లో గణితం యొక్క ప్రాధాన్యత చాలా ఉంది అన్నారు ఉదయం లేచిన నుండి రాత్రి పడుకొనే సమయం దాక గణిత బాషా లోనె మాట్లాడుతాం అన్నారు విద్యార్థులు ప్రాజెక్ట్స్ చాలా బాగా చేశారు తేలికగా లెక్కలు చేసే విధానము మరియు ఈజీ గా 20ఎక్కలు చెప్పే విధానం బాగా ఉంది అన్నారు విద్యార్థులు బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు సమాజం కి తల్లిదండ్రులకి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకోని రావాలి మంచి క్రమశిక్షణ అలవాటు పెద్దల పట్ల గౌరవ మర్యాద ఉండాలి అన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించేది భారతదేశం ఒకటే..

– బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27: ప్రపంచంలో సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవించేది భారతదేశం ఒకటేనని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృతంలో ఆధ్యాత్మికం వెల్లువిరుస్తుందని పేర్కొన్నారు. దేశం రాష్ట్రంలో గుళ్ళు గోపురాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. శనివారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ మన్నె వారి జలాల్పురం గ్రామంలో 18 అడుగుల కాళీమాత విగ్రహా ప్రతిష్టాపన యజ్ఞ హెూమ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కావేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీసీ కుల సంఘాల జేసి చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరై కాళీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత చిన్న పల్లెటూరులో ఇలాంటి విగ్రహాన్ని నెలకొల్పడం సంతోషకరమని రాబోయే రోజుల్లో ఇది ఒక పర్యటక కేంద్రంగా



మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఆలయానికి 100 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం తరఫున రోడ్లు తోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భానూరి కృష్ణమాచారి, లక్ష్మణ్, నరహరి చారి, అనంతోజు బ్రహ్మాచారి, తాటికొండ శ్రీనివాస్, భాను కృష్ణమాచార్యులు, బ్రహ్మాచారి, వల్లబోజు నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రావణ మూవీ టీజర్ ను లాంచ్ చేసిన హీరో ఉపేంద్ర

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



కే ఆర్ సినీ ప్రొడక్షన్. రుద్రావణ మూవీ. ముహూర్తం హీరో ఉపేంద్ర. చేతులు మీదుగా. టీ జర్. ను లంచ్ చేశారు. మూవీ డైరెక్టర్ వి, బాల మురళి నాయక్ ప్రొడ్యూసర్ కుమార్ కి. ఆల్ ది బెస్ట్ చెప్పారు త్వరలో స్టార్ట్ కాబోయే సినిమా లో ఉపేంద్ర సార్ కూడా. మెయిన్ లీడ్ చేస్తునారు మూవీ హీరో హర్షిత్ శెట్టి. హీరోయిన్ మాణికరాజ్. ఈ సినిమా మార్చి నెలలో ఉండి స్టార్ట్ అవుతుందని. మూవీ డైరెక్టర్ వి, బాల మురళి నాయక్. ఈశ్వర్ వెల్లడి%శీ%చారూ ఈ సినిమాకి కో. డైరెక్టర్ సంతోష్. శివగంగా మూవీ కో డైరెక్టర్. గా చేస్తున్నారు. తదితర అంశాలు తర్వాత వెల్లడిస్తారు అనీ చెప్పారు.

# సిపిఐ శతజయంతి వేడుకలు ఘనంగా పోలంపల్లిలో ఎగిరిన సిపిఐ జెండా

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



భారత గడ్డపై సిపిఐ ఆవిరాహేనికి నేటితో 100 ఏళ్లు పూర్తైన సందరరేగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ బోయిని తిరుపతి జెండా ఎగరవేసి పార్టీ శతాబ్ది ప్రాముఖ్యతను వివరించారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సిపిఐ చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, ముత్త ఎల్లస్వామి, పిట్టల తిరుపతి, మేకల శ్రీనివాస్, మల్లేశం, దళపతి, ఐలయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ శతజయంతిని విజయవంతంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు

# గురుజకుంట సర్పంచ్ పాండు ను సన్మానించిన ఫెర్టిలైజర్ యజమాని సందీప్ రెడ్డి





మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గురుజకుంట గ్రామ సర్పంచ్ గా పాండు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు మరియు ఫెర్టిలైజర్ యజమాని చేతిరెడ్డి సందీప్ రెడ్డి పాండును ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సతీష్, ప్రసాద్, నాజర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో 18వ పడి పూజ పూజ మహెూత్సవం అత్యంత వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి ఆధ్వర్యంలో గణపతి హెూమం, పూర్ణాహుతి,అయ్యప్ప స్వామి వారికి అభిషేకం, నిర్వహించి, ఆలయ కమిటీ సభ్యుల తో స్వామి వారిని ముస్తాబాద్ పురవీధులలో భక్తుల దర్శనార్థమై ఊరేగింపు గా అయ్యప్ప ఆలయం నుంచి ప్రధాన కూడాల్లో మేల తాంబూలాలతో అయ్యప్ప భక్తులతో,అయ్యప్ప స్మరణతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నం రాజేందర్ రెడ్డి గృహంలో పడిపూజ, తిరువ భరణ పూజ, తదనంతరం అన్న ప్రసాద చేశారు.

# మీరుదొడ్డి మండల కేంద్రం లో పులి సంచారం

మేకర్తి దిన పత్రిక. సిద్దిపేట జిల్లా 27
ఇన్చార్జి పాపని స్వామి ప్రతినిధి



సిద్దిపేట : జిల్లా . మీరుదొడ్డి. మండలం కేంద్రం లో. పులి సంచారం భయబ్రాంతులో ఆయా గ్రామాల ప్రజలు అందే గ్రామంలో. మరియు మగ్రి కుంట. బుస్వపూర్. తోరణాల. వరదరాజు పల్లీ. గోవర్ధనగిరి. గుడికందుల. కొండాపూర్. అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు

# చుంచనకోట గ్రామ సర్పంచ్ శ్రీనివాసు ను సన్మానించిన బి ఆర్ ఎస్ నేత సందీప్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చుంచన కోట గ్రామ సర్పంచ్ గా గొర్రె శ్రీనివాసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు మరియు బి ఆర్ ఎస్ నేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి గొర్రె శ్రీనివాస్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన కమిటీకని సన్మానించిన ఆలయ కమిటీ


మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ ఐరేని నరసయ్య ఉపసర్పంచ్ బొమ్మర శ్రీనివాస్ వార్డు సభ్యులను శు క్రవారం సన్మానించిన దోమకొండ శ్రీ చాముండేశ్వరి ఆలయ కమిటీ మరియు అర్చకుల సంఘం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిద్ధారెడ్డి మాజీ జడ్పిటిసి తిరుమల గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి నల్లపు శ్రీనివాస్ వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్ బత్తిని సిద్ధ రాములు బీసు సతీష్ కటికే శ్రీనివాస్ నర్సింలు ఆలయ ప్రధాన అర్చకులు క ృష?మూర్తి శర్మ శరత్ చంద్ర శర్మ వెంకటేశ్వర శర్మ రామక ృష? శర్మ సీతారాం మధు బొబ్బసాని శంకర్ గోపాల రెడ్డి దీకొండ శంకర్ బాలా గౌడ్ బొద్దుల బాలచంద్రన్ తదితరులు పాల్గొన్నారు

# న్యూఇయర్ కి ఫ్యామిలీతో ఉంటారా జైల్లో ఉంటారా సజ్జనార్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 27 ప్రతినిధి





జనవరి 1 వరకు స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కొనసాగుతుందని హైదరాబాద్ సజ్జనార్ పేర్కొన్నారు. 2025 వార్షిక నేర నివేదిక విడుదల సందర్భంగా పౌరులను హెచ్చరించారు. 'మద్యం తాగి పట్టుబడితే జైల్లో వేయటం ఖాయం. మొత్తం ఇప్పటికే న్యూ ఇయర్ డ్రంకెన్ డ్రైవ్ నడుస్తోంది. ఈ ఏడాది నగరంలో నేరాలు 15% తగ్గాయి. పోక్సో కేసులు కూడా తగ్గుముఖం పట్టాయి. 368 కేసుల్లో రూ.6.45 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశాం' అని తెలిపారు

# సఫాయి కార్మికుల జీతాలు పెంచాలి : ఎమ్మార్పీఎస్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సఫాయి కార్మికులకు ప్రస్తుతం అందుతున్న జీతానికి అదనంగా మరో రూ.5,000 పెంచాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది.సఫాయి కార్మికులు సంతోషంగా ఉంటేనే గ్రామాలు పరిశు భ్రంగా ఉంటాయని, గ్రామాల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఎమ్మార్పీఎస్ నాయకుడు మురళి మాదిగ అన్నారు.గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీల్లో పాలకవర్గం లేకపోవడంతో జీతాల చెల్లింపులో జాప్యం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం పాలకవర్గం ఏర్పడిన నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు స్పందించి పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జీతాల పెంపుతో పాటు ఆరోగ్య భద్రత కల్పించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# నిండు జాతరకల్లా పనులు పూర్తి అయ్యేనా!

నామమాత్రంగా నాసిరకంగా పనులు పూర్తిచేసి చేతులు దులుపు కోవాలనుకుంటున్న కాంట్రాక్టర్లు

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



మేడారం మహా జాతర పనులను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సందర్శించారు ఈ సందరరేగా అతను మాట్లాడుతూ జాతరకు ఇంకా 30 రోజుల సమయమే ఉన్నది కానీ ఎక్కడి పనులు అక్కడనే నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. ఇప్పటికే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకోవడానికి తండోపతండాలుగా తరలి వస్తున్నారు కానీ అక్కడ అసంపూర్తిగా ఉన్న రోడ్ల వల్ల ఇబ్బందులు పడుతున్నారని వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం లేకుండా పోయిందని జాతర సమయం దగ్గరకు వస్తున్న కూడా పనులలో మాత్రం వేగవంతం మాత్రం లేకుండా పోయింది జాతర దగ్గరకు వస్తుందన్న సాకుతో కాంట్రాక్టర్లు నాసిరకంగా రోడ్లు కలవట్లు నిర్మించి చేతులు దులిపేసుకొని డబ్బులు పోగేసుకోవాలని చూస్తున్నారని అన్నారు. ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం మంత్రిగారు వెంటనే స్పందించి పనులను వేగవంతం చేసి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యూకే ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో 18వ పడి పూజ పూజ మహెూత్సవం అత్యంత వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి ఆధ్వర్యంలో గణపతి హెూమం, పూర్ణాహుతి,అయ్యప్ప స్వామి వారికి అభిషేకం, నిర్వహించి, ఆలయ కమిటీ సభ్యుల తో స్వామి వారిని ముస్తాబాద్ పురవీధులలో భక్తుల దర్శనార్థమై ఊరేగింపు గా అయ్యప్ప ఆలయం నుంచి ప్రధాన కూడాల్లో మేల తాంబూలాలతో అయ్యప్ప భక్తులతో,అయ్యప్ప స్మరణతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నం రాజేందర్ రెడ్డి గృహంలో పడిపూజ, తిరువ భరణ పూజ, తదనంతరం అన్న ప్రసాద చేశారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని సన్మానించిన గిరి కొండల్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




సిద్దిపేట్ జిల్లా కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి నివాసానికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా అంక్ష రెడ్డి ని గిరి కొండల్ రెడ్డి సన్మానించి స్వీట్ తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగ రావు మద్దూర్ మండల్ యూత్ అధ్యక్షులు బియ్య మహేష్ మద్దూర్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు చల్ల శేఖర్ రెడ్డి అందె బాలచందర్ తదితరులు జిల్లా అధ్యక్షురాలిని కలుసుకోవడం జరిగింది.

## రానున్న పదో తరగతి పరీక్షల పై పిల్లల విద్యాభ్యాసంపై తల్లిదండ్రులు ద ృష్టి పెట్టాలి.

**సిద్దపేట్ జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మేకర్తి న్యూస్ బాలకిషన్**



విద్యార్థులు ఉదయం అల్పాహారంలో రాగి జావా తాగేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ వెంకటయ్య గారి ద ృష్టికి తీసుకురాగా వారి సొంత డబ్బులతో విద్యార్థులు రాగి జావ తాగేందుకు గ్లాసులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు భూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో చైర్మన్ వెంకటయ్య గారు మాట్లాడుతూ..విద్యార్థుల తల్లిదండ్రులు రానున్న పదవ తరగతి పరీక్షలను ద ృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు విద్యపై ఏకాగ్రతను పెంచేందుకు,క ృషి చేసేందుకు ఉపాధ్యాయులది మరియు తల్లిదండ్రులది అని కీలక పాత్ర అని సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు స్టడీ హవర్స్,పరీక్షలకు సిద్ధత,పాఠశాలకు హాజరు శాతం,పిల్లల పరిరక్షణపై తల్లిదండ్రులు ద ృష్టి పెట్టాలి అని కోరారు.విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ వెంకటయ్య గారి ద ృష్టికి మరియు సర్పంచ్ జన్నారెడ్డి గారి ద ృష్టికి పలు సమస్యలు తీసుకు రాగా..
పాఠశాలలోని ఉపాధ్యుడు.మధ్యన భోజనం సరిగ్గా వండకపోవడం మూత్రశాలలు ఇతర సమస్యలు విన్నపించారు.వాటిని ఉద్దేశించి తక్షణంగా పిఈటి ఉపాధ్యాయుడిని తల్లిదండ్రుల నిర?యంతో పాఠశాలకు పిలిపించి విధి నిర్వహణలో మరల విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన ఉద్యోగం నుంచి వెలివేయబడతావు అని హెచ్చరించి సోమవారం నుండి విధులకు హాజరుకావాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే వారిని పిలిచి చివరి అవకాశం గా విన్నపించి వంటలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని హెచ్చరించారు.పాఠశాలలోని మూత్రాశయాలు సరి చేయించేందుకు వారం లోపట పనులను ప్రారంభించి సమకూరుస్తామని హామీ ఇచ్చారు

## పురాతనమైనశివాలయమును శుభ్రం చేసిన కడవెరుగు గ్రామస్తులు.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండలం కడవెరుగు గ్రామంలో పురాతనమైన శివాలయం కోనేరు గుడి వద్ద గల పురాతనమైన కోనేరును గ్రామంలోని యువత ముందుకు వచ్చి కోనేరులో ఉన్న చెట్ల పొదలను మరియు చెత్తాచెదారము శుభ్రం చేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా మరియు ఉప సర్పంచ్ జంగా సురేందర్ వార్డు మెంబర్ తుమ్మల క ృష? వివిధ సంఘాల యూత్ నాయకులు కోడూరు సత్యనారాయణ జలిగాము రమేష్ ఆరుట్ల లింగం కోడూరు అంజి దొడ్డి కనకయ్య గజరాజు నరసింహులు ఎర్రబోయిన బాపురాజు పిట్టల సురేష్ పొన్నం సాయి పిట్టల సాయి బ్యాగరి తిరుపతి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారికి గ్రామం తరపున గ్రామ పంచాయతీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– ప్రజలకు సేవ చేసి మంచి పేరు సంపాదించుకోవాలి: కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**– వెల్లుల గ్రామ సర్పంచ్ తిరుపతి ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు, కోమి రెడ్డి విజేయ్ ఆజాద్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**




ప్రజలు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలి ప్రజలకు సేవ చేసి మంచి పేరు సంపాదించుకోవాలి అని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు శుక్రవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గా గూడూరు తిరుపతి ప్రమాణస్వీకారం చేయగా ఇట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు. ఈ సందరరేగా ప్రమాణ స్వీకారం చేసిన గూడూరు తిరుపతి ని మరియు ఉప సర్పంచ్ ని వార్డ్ సభ్యులను జువ్వాడి నర్సింగరావు శాలువాల తో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. గ్రామాలను అభివ ృద్ధి పథంలో తీసుకుపోవాలని అందుకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ ద్వారా మంజూరైన 25వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెల్లుల గ్రామంలోని మహాలక్ష్మి టెంపుల్ వెళ్లే రోడ్డుకు జువ్వాడి రత్నాకర్ రావు రోడ్డుగా నామకరణం చేశారు. అనంతరం ఎస్ డి ఎఫ్ నిధుల నుండి వెల్లుల రామచంద్రంపేట మున్నూరు కాపు సంఘ భవనానికి మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని మరియు విట్టంపేట విడీసీ భవనానికి నాలుగు లక్షల రూపాయల ప్రొసీడింగ్ లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# అర్హులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిందే.. అందుకోసమే ఐక్య పోరాటాలు

**– డబ్ల్యూజేఐ రాష్ట్ర నేతలు తాడూరు కరుణాకర్, శివవనాద్రి ప్రమోద్ కుమార్ స్పష్టం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిందేనని, ఈ అంశంలో జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించేందుకు ఐక్య పోరాటాలు తప్పవని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివవనాద్రి ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పలువురు జర్నలిస్టులు శుక్రవారం డబ్ల్యూజేఐలో చేరిన సందరరేగా జస్టిస్ కుమారయ్య వేడుకల మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నూతన అక్రిడిటేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అసమంజసంగా, అసంబద్ధంగా ఉన్నాయని విమర్శించారు. జర్నలిస్టులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగబోదని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం నిబద్ధతతో పనిచేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులను స్వప్రయోజనాల కోసం ఉపయోగించి వదిలేసే కొన్ని సంఘాల నాయకత్వ తీరుతో విసిగిపోయి అనేక మంది తమతో కలిసి రావడం శుభపరిణామమని అన్నారు. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా డబ్ల్యూజేఐ నిరంతరం క ృషి చేస్తుందని తెలిపారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం దశాబ్దకాలానికి పైగా ఎదురుచూపులు చూడాల్సి రావడం దురద ృష్టకరమని వ్యాఖ్యానించారు. కేవలం ఒకే సంఘ నాయకుడి సూచనలను ప్రభుత్వం అనుసరించడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. అలాంటి వ్యక్తులు, సంఘాలను దూరం పెట్టకపోతే యావత్ జర్నలిస్టు సమాజం ప్రభుత్వానికి దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై సమగ్రంగా పరిశీలించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కొడిమ్యాల మండల వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి యూనియన్ నేతలు తాడూరు కరుణాకర్, శివవనాద్రి ప్రమోద్ కుమార్‌తో పాటు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ ద ృక్పథాన్ని పెంపొందించాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**– జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



విద్యార్థుల్లో శాస్త్రీయ ద ృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను స ృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు.నిత్యజీవితంలో రోజువారి కార్యక్రమాన్నీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై ద ృష్టి పెట్టాలని అన్నారు. నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ?ంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతోపాటు ప్రాక్టికల్స్ పై ద ృష్టి సాధించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు.మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివ ృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు.తాను గతంలో సైంటిస్ట్ గా పని చేసిన అనుకోని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం, సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జె వి వి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామచంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు, ఆర్ వెంకటేశ్వరరావు, ఎన్ దేవేందర్, గంగారాం, శంకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి ఘనంగా సన్మానం.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



గంభీరావుపేట మండల కేంద్రంలో చెందిన గుడి కాడి నాగరాజ్ యాదవ్ గ్రూప్ 3 లో జూనియర్ అసిస్టెంట్ హైదరాబాద్ ఇంటర్ బోర్డు హయ్యర్ ఎడ్యుకేషన్ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ క ృష? కాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేషం యాదవ్ నాయకులు పెదవేణి వెంకట యాదవ్ గోగు లింగం యాదవ్ టి దేవేందర్ యాదవ్ బినమైని శ్రావణ్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ ఎలుక మల్లేశం యాదవ్ గుడి కాడి శ్రీకాంత్ యాదవ్ అన్వేష్ యాదవ్ నవీన్ యాదవ్ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పట్టణంలో ఘనంగా పేద బడుగు బలహీన నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి జరిపిన జనసైనికులు

**– రామన్నపేట రోడ్డు కు స్వర్గీయ వంగవీటి మోహన రంగా మార్గ్ గా నామకరణం చేయాలి**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

నందిగామ పట్టణం నందిగామ గాంధీ సెంటర్ లో నియోజకవర్గ జనసైనికులు పేద బడుగు బలహీన వర్గాల పెన్నిధి విజయవాడ తూర్పు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందరరేగా నందిగామ పట్టణం గాంధీ సెంటర్ లోగల రంగా విగ్రహానికి పాలాభిషేకం గావించి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసైనికులు ఈ సందరరేగా జనసేన పార్టీ నాయకులు పూజారి రాజేష్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని సేవలు చేశారని ఆయన పేదల సంక్షేమమే ఆశయంగా కడదాక పోరాడారని పేదల ఇళ్ల పట్టాల కోసం ప్రాణ త్యాగం చేశారని మోహనరంగా లాంటి నాయకుడు రాజకీయాలలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ని రాజకీయాలలో గొప్ప సూర్తిదాయకంగా నిలిచిపోయారని అన్నారుగత ప్రభుత్వ నందిగామ నియోజకవర్గం శాసన సభ్యులు మొండితోక జగన్ మోహనరావు రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పార్టీలకతీతంగా పరిస్తితులకు అతీతంగా వారిని గౌరవిస్తున్నామని అదే విధంగా తమ %చీణూ% కూటమి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అవిరళ క ృషి చేసిన శ్రీ వంగవీటి మోహన రంగా పేరును పట్టణంలోని రామన్నపేట రోడ్డుకు పెట్టాలని రంగా అభిమానులు గా జనసైనికులు గా కోరుతున్నామని పూజారి రాజేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి వెంకటేశ్వరరావు, గుండాల బాలాజీ పోలిశెట్టి వరుణ్ బీజేపీ నాయకులు వందేమాతరం అశోక్ నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు రామిశెట్టి బుజ్జి రామిరెడ్డి నరసింహారావు తానూరి సుధాకర్ తాటి నరేంద్ర కొత్త రామ్ గోపాల్ వీరులపాడు మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అజారుద్దీన్ నందిగామ మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగంశెట్టి శ్రీనివాస్ సిద్ధివినాయక ల్యాబ్ రవీంద్ర ఆకుల నరసింహ తెలుగుదేశం పార్టీ 20 వ వార్డు ఇంచార్జ్ దుగ్గిదేవి గోపి తెప్పలు కోటేశ్వర రావు పలువురు హాజరై వంగవీటి మోహనరంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రాణత్యాగం చేశారని తెలుగు ప్రజలు ఆయన్ను ఒక పోరాట యోధుడిగా ఆదర్శమూర్తిగా రంగా గారిని తలుచుకుంటూ ఉంటారనీ పేర్కొన్నారు జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గం

# నందిగామ పట్టణంలో శ్రీ విద్యా హైస్కూల్ విద్యార్థిని కి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



రాష్ట్ర స్థాయి వక్త ృత్వపోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం కి చెందిన శ్రీ విద్యా హై స్కూల్ విద్యార్థిని జాతీయ వినియోగదారుల దినోత్సవం సందరరేగా విజయవాడలోని చిత్తులూరి హైస్కూల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వక్త ృత్వపోటీలలో శ్రీవిద్యా హై స్కూల్ విద్యార్థిని ఎన్. సాత్విక (ఇంగ్లీష్ మీడియంలో) ప్రథమ బహుమతి సాధించింది. విజయవాడ లో గల తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీ లక్ష్మి షా చేతుల మీదుగా పది వేల రూపాయల నగదు బహుమతి షీల్డ్ అందుకుంది ఈ సందరరేగా పాఠశాల అధ్యక్షులు శ్రీ కందుల మల్లికార్జున రావు డైరెక్టర్ శ్రీ మేకల రాము ఆర్.రవి ప్రిన్సిపాల్ శ్రీ ఐ. చిన్న జోస్ మరియు ఉపాధ్యాయులు విద్యార్దినిని అభినందించారు

# పరిటాల గ్రామం లో వంగవీటి మోహనరాంగా 33 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



నందిగామ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఉమ్మడి కృషా? జిల్లా శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆదేశాల మేరకుపరిటాల గ్రామం లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వంగవీటి మోహనరాంగా 33 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మార్త శ్రీనివాసరావు

# చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

***– 252 జీవోను సవరించే వరకు పోరాటం ఆగదు.***

***– జర్నలిస్టులు హక్కులను కాల రాస్తామంటే సహించేది లేదు.***

***– టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా***

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

వేములవాడ,డిసెంబర్ 26 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యు జే హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన ఈనెల 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల



హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేత ృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధ ృత పరుస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బర్, దేవ్భేటి ప్రవీణ్, చేకూర్తి నవీన్ లు పాల్గొన్నారు...

# ఉద్యోగి అన్నాక పదవి విరమణ తప్పదు

**వేంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న : కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

ఉద్యోగి అన్నాక పదవి విరమణ తప్పదు అని వారు అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు శుక్రవారం జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వేంపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ మెరుగు అశోక్ గౌడ్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోమిరెడ్డి విజయ్ ఆజాద్ లు పాల్గొన్నారు ఈ సందరరేగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఉద్యోగి అన్నాక పదవి విరమణ తప్పదని వారు అందించిన మంచి సేవలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతాయని తెలుపుతూ మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ సందరరేగా పదవి విరమణ పొందుతున్న పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్ ను గ్రామస్తులు ఉద్యోగులతో కలిసి గజమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు

# ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు పరామర్శ

**– ఓడిన మీరే విజేతలు**

**– మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి..**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

చెన్నారావుపేట మండలంలోని బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ధైర్యం నింపేందుకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శ యాత్ర చేపట్టారు ఈ సందరరేగా అభ్యర్థులకు,వారి కుటుంబ



సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించిన పలు గ్రామాలకు చెందిన అభ్యర్థుల వివరాలు..ఖాదర్ పేట: కూస రమా – రవికుమార్, కోనాపురం: చిలువేరు రవి, ఎల్లయ్యగూడెం: కందికొండ విజయ్ కుమార్ బోజెర్వు: గడ్డల బిక్షపతి ధర్మ తండ: బోడ బద్రు శంకరం తండ: భూక్య శ్రీను లను పరామర్శించి అనంతరం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.ఓటమి చెందిన అభ్యర్థులకు పార్టీలో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాసేవయే లక్ష్యం ఇదే పోరాట సూర్తితో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని,వచ్చే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఆశీర్వదిస్తారని పిలుపునిచ్చారు.అధికార దుర్వినియోగం అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు, అధికారులు చాలా చోట్ల బిఆర్ఎస్ విజయాలను తారుమారు చేశారని మండిపడ్డారు.ఎన్నికల ఫలితాలపై కోర్టులో సవాల్ చేస్తామని, న్యాయపరంగా, చట్టబద్ధంగా పోరాడి గెలుస్తామని స్పష్టం చేశారు.పోలీసుల అరాచకాలకు అడ్డులేకుండా పోయింది. విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫలితాలను తారుమారు చేసినా, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ కార్యదర్శి, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్ లు. మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట నూతన గ్రామపంచాయతీ పాలకవర్గంను సన్మానించిన బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు

మేకర్తి దినపత్రిక నవంబర్ 27 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు ఘనంగా సన్మానించినారు వారు మాట్లాడుతూ రాజుపేట కు నాకు విడదీయనాని బంధం ఉన్నదని ఈ గ్రామ ప్రజల సపోర్టు ఎప్పుడు మర్చిపోలేనని కొత్తగా గెలిచిన పాలకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండిమంచి చెడు చూసుకుంటూ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా క ృషి చేస్తానని ఆయన మాట్లాడారు మండలంలోని రాజుపేట యువ పంచాయతీ గా పేరు ఉంటుందని ఆయన అన్నారు ఈ పంచాయతీ పాలకవర్గం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల మేరకు క ృషి చేస్తానని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష నరేష్ ఉపసర్పంచ్ బండి రాజశేఖర్ వార్డు సభ్యులు గొల్ల నవనీత నరేష్ పెద్ది లక్ష్మణ్ ముడికే దేవవ్వ దిండి సింధుజ నవీన్ మూడిక సురేష్ ముడిక ప్రసాద్ అల్లే రాజహంస సత్యం లను శాలువాలతో ఘనంగా సన్మానించినారూ ఈ కార్యక్రమంలో నాయకులు దిండి కిష్టయ్య పల్లె రాజయ్య ఘటిక శ్రీనివాస్ బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టులో పవన్ కళ్యాణ్ శంకుస్థాపనకు సిద్ధం జనవరి 3న ఆంజనేయ స్వామి సన్నిధికి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



మల్యాల మండలం కొండగట్టులో 3వ తేదీ శనివారం రోజున తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని పవిత్ర క్షేత్ర అభివ ృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.గత సందర్శన సందరరేగా ఆలయ బోర్డుతో భక్తుల కోసం దీక్ష విరమణ మండపాల అవసరాన్ని గుర్తించిన పవన్ కళ్యాణ్ అభ్యర్థనపై, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో 2000 మంది భక్తులకు సరిపడే దీక్షా విరమణ మండపం మరియు 96 గదుల సత్రం నిర్మాణానికి 35.19 కోట్ల నిధులు మంజూరు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధుల అమోదం సాధించినట్లు సమాచారం.ఆలయంలో నిర్మాణ ప్రారంభానికి సంబంధించి శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన ప్రసంగం కూడా ఉంటుంది.ఈ కార్యక్రమం జనసేన శ్రేణులకు, వీర మహిళలకు గర్వకారణమని భావించి, ఉమ్మడి పది జిల్లాల నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకత్వం తమ తమ నియోజకవర్గాల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవ్వేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది

# శ్రీ సరస్వతీ శిశు మందిర్లో మహిళా శక్తికి వేదికగా సప్తశక్తి సంగం కార్యక్రమం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందరరేగా 'సప్తశక్తి సంగం' ఆధ్వర్యంలో మహిళా చైతన్య కార్యక్రమం శుక్రవారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. 250 మందికి పైగా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముఖ్య అతిథిగా డాక్టర్ ఆకుల శైలజ హాజరుకాగా, కార్యక్రమానికి సముద్రాల ప్రణీత రాణి అధ్యక్షత వహించారు. తోట సునీత, సిరికొండ పుష్పలతలను సన్మానించారు. ముఖ్య వక్తలుగా అలివేలు మంగ, వాణి సక్కుబాయి పాల్గొన్నారు.వాణి సక్కుబాయి మాట్లాడుతూ దేశాభివ ృద్ధిలో మహిళల పాత్ర కీలకమని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి, వారి ప్రతిభను ప్రోత్సహించినప్పుడే సమాజం ముందుకు సాగుతుందన్నారు. కుటుంబం నుంచి సమాజం వరకు మహిళల సేవలు దేశ ప్రగతికి ఆధారమని పేర్కొన్నారు.అలివేలు మంగ మాట్లాడుతూ కుటుంబ స్థాయిలోనే పర్యావరణహిత అలవాట్లు ప్రారంభించాలని సూచించారు. భూమి వనరుల సంరక్షణ, ప్రక ృతిని కాపాడే చర్యలు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యతగా అభివరి?ంచారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ, సాంబశివరావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యుడు సముద్రాల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ వాకర్ అసోసియేషన్ వాలీబాల్ పోటీలు ఘనంగా

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్‌లో నేతాజీ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు ఐదు జట్లుగా విడిపోయి క్రీడాసూర్తితో పోటీపడ్డారు. ఈ పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ సిహెచ్. రవీందర్ టీమ్, సెకండ్ ప్రైజ్ సారంగపాని టీమ్, థర్డ్ ప్రైజ్ విజయ్ కుమార్ టీమ్, ఫోర్త్ ప్రైజ్ శేఖర్ గౌడ్ టీమ్, ఫిఫ్త్ ప్రైజ్ ఏ జ్యోతి క ృష? టీమ్ గెలుచుకున్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితం ప్రారంభమైన నేతాజీ వాకర్ అసోసియేషన్ అప్పటి నుంచీ క్రమం తప్పకుండా ప్రతి ఏడాది వాలీబాల్ పోటీలను నిర్వహిస్తూ వస్తోంది. ఈ పోటీల్లో ఉన్నత పదవుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సహా అనేక మంది సభ్యులు పాల్గొనడం విశేషం. క్రీడల ద్వారా ఆరోగ్యం, స్నేహభావం, ఉత్సాహం పెరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. క్రీడాసూర్తితో సాగిన ఈ వాలీబాల్ ఉత్సవం పాల్గొన్న వారందరిలో ఆనందాన్ని నింపింది.

# హన్మకొండలో ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



శుక్రవారం సంఘ వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో హనంకొండ లో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హన్మకొండ వారి స్వగ ృహంలో జరపడం జరిగింది ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై బర్తుడే కేకును కట్‌చేసారు ఈ జన్మదిన వేడుకల్లో ఐయన్‌టియుసి జిల్లా అద్యక్షులు కూర వెంకట్, పిల్లి సాంబశివరావు డాక్టర్ మార్క విజయ్ ,తోట వెంకన్న ,రేవూరి రణధీర్‌రెడ్డి బుచ్చిరెడ్డి ,పంజాల జ్ఞానేశ్వర్ ,దబ్బట రమేశ్, కీర్తి జయంత్, జంట దేవేందర్ రెడ్డి,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఇల్లంతకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 30న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదిన వేడుకలకు హాజరుకావాలని ఆలయ చైర్మన్ గింగిలే రామారావు రెడ్డి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించారు. శుక్రవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గింగిలే రామారావు రెడ్డి శాలువాతో సన్మానించి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి కార్యక్రమాల ఆహ్వాన పత్రికను అందజేయడంతో పాటు తిరుపతి దేవస్థానం లడ్డును ప్రసాదంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిసెల పరమేష్ రెడ్డి, గోలి కిరణ్ రెడ్డి, ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏది రైతు భరోసా:

**బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



అశ్వారావుపేట తన నివాసంలో సున్నం నాగమణి మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమై నెలరోజులు అయింది. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా సొమ్ము రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు., ఇంతకు రైతు భరోసా సొమ్ము వస్తుందా రాదా అనేది రైతులు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డిసెంబర్ నెలలో రైతు భరోసా రైతు ఖాతాలో జమ చేసేది.

రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ సంబంధించిన పెట్టుబడి సహాయం పై నోరు విప్పడం లేదని రైతులు ఆవేదం వ్యక్తపరుస్తున్నారు. భారీ వర్షాలు, తుఫాన్ వల్ల వానాకాలం పంటలు దెబ్బ తినడం, పండిన కాస్త పంటలకు కూడా ధరలు లేకపోవడంతో రైతులు నష్టపోయారు. పెట్టుబడులకు చేసిన అప్పులు తీరకపోవడంతో ఆర్థికంగా కుదేలయ్యారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. తక్షణమే యాసంగి సీజన్ రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సున్నం నాగమణి డిమాండ్ చేస్తుంది.

# తొమ్మిదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ధర్మపురికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు : కరీంనగర్ ప్రెస్ మీట్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



తొమ్మిదేళ్ల బి ఆర్ఎస్ పాలనలో ధర్మపురి కి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం కరీంనగర్ జిల్లా ఆర్ అండ్ బి అతిథిగ ృహంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతు నా ధర్మపురి నియోజకవర్గం పూర్తిగా రైతు ఆధారిత ప్రాంతమని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లో ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు గత తొమ్మిదేళ్ల బి ఆర్ఎస్ పాలనలో ధర్మపురి కి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని దుస్థితి అని విమర్శించారు 2016లో జీవో నం.71 ప్రకారం ప్రారంభించిన కాళేశ్వరం లింకు టు ప్రాజెక్ట్ 2022 వరకు పూర్తి చేయలేదని, అంచనాలను రూ.136 కోట్లకు పెంచారని విమర్శించారు ఎలాంటి అనుమతులు లేకుండా అప్పటి కాంట్రాక్టర్‌తో చీకటి ఒప్పందాలు చేసి పనులు ప్రారంభించారని ఆరోపించారు కాళేశ్వరం లింక్ 2 పేరుతో 1,020 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని, ధర్మపురి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని నాటి సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలు అమలుకాలేదన్నారు. అప్పటి మంత్రులు 146 గ్రామాలకు సాగునీటి గురించి ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని తెలిపారు. కాళేశ్వరం లింక్ టు పేరుతో ఒడ్డెర జాతి ప్రజలను పోలీసులతో బెదిరించి గుట్టను ఖాళీ చేయించారని, భూములు ఇవ్వకపోతే కేసులు పెడతామని రైతులను బెదిరించారని ఆరోపించారు ప్రజలను మోసం చేయడం తనకు తెలియదని, నిజాలు మాత్రమే మాట్లాడుతున్నానని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. తాను కేవలం ఆరు నెలలుగా మంత్రిగా ఉన్నప్పటికీ, 80 మంది విద్యార్థులను పొలాస అగ్రికల్చర్ కాలేజీకి పంపించి రూ.7 కోట్ల బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ద్వారా చెల్లించామని తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ మంత్రిగా దళిత బిడ్డలను గత పాలకులు విస్మరించారని విమర్శించారు. తన రాజీనామాపై మాట్లాడే వారికి సమాధానంగా "నేను రాజీనామా చేయాలా వద్దా అనేది ధర్మపురి నియోజకవర్గ ప్రజలే నిర?యిస్తారు" అని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నూటికి నూరు శాతం కట్టుబడి ఉంటానని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో పడిందని, ప్రస్తుతం మా పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలియజేశారు ధర్మపురి నియోజకవర్గ అభివ ృద్ధి కోసం పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్ డిపో తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ట్రైబల్ మినిస్టర్ ద్వారా రూ.60 కోట్ల అభివ ృద్ధి నిధులు తీసుకువచ్చామని, వాడ వాడ అభివ ృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని తెలిపారు మరో మూడు సంవత్సరాల్లో తాను ఇచ్చిన అభివ ృద్ధి హామీలు అమలు చేయకపోతే రాజీనామా చేయడానికి సిద్ధమని స్పష్టమైన సవాల్ విసిరారు. మూడు సంవత్సరాల్లో చేసిన అభివ ృద్ధి ఆధారంగానే ప్రజల ముందుకు వెళ్లి ఓటు అడుగుతానన్నారు జనవరి చివరి వారం వరకు గోదావరి పుష్కరాలకు సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో నిధులు వెచ్చించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# కరీంనగర్‌లో కోతుల బెడదపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**- మాజీ మేయర్, బీజేపీ నేత సునీల్ రావు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

కరీంనగర్ నగరంలో కోతుల కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని మాజీ మేయర్, బీజేపీ నేత సునీల్ రావు పేర్కొన్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా నగర పాలక సంస్థ తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు నగర మున్సిపల్ కమిషనర్‌కు సునీల్ రావు వినతిపత్రం సమర్పించారు. గత ఏడాది కాలంగా నగరంలో కోతులను పట్టించే కార్యక్రమం అమలు కాకపోవడంతో అనేక డివిజన్లలో కోతుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన తెలిపారు. కోతుల వల్ల ప్రజలు నిత్యం భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పిల్లలు, వ ృద్ధులు బయటకు రావడానికే భయపడుతున్నారని పేర్కొన్నారు. కోతుల దాడుల్లో ప్రజలు గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటుండగా,వాహనదారులు కోతులను చూసి అదుపు తప్పి కిందపడటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇళ్లలోకి చొరబడి కోతులు ఆస్తి నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పాలక వర్గంగా ఉన్న సమయంలో నగరంలో మూడు వేలకుపైగా కోతులను పట్టించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. అప్పట్లో నగర పాలక సంస్థ ద్వారా రూ.10 లక్షల నిధులతో కోతులను పట్టేందుకు వర్క్ ఆర్డర్ జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఆ వర్క్ ఆర్డర్‌ను వెంటనే అమలు చేస్తూ సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి, కోతుల బెడద ఎక్కువగా ఉన్న డివిజన్లలో ప్రాధాన్యతా క్రమంలో పట్టింపు కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటం నగర పాలక సంస్థ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్న సునీల్ రావు, అధికారులు ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు



తీసుకోవాలని నగర ప్రజల తరపున కోరారు. కోతుల బెడద నుంచి నగర ప్రజలకు త్వరితగతిన విముక్తి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కవ్వింపు రాజకీయాలకు పాల్పడితే ఊరుకునేది లేదు:

**- కందుకూరి రజినీకాంత్ హెచ్చరిక**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కొందరు చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ కవ్వింపు చర్యలకు తెరలేపుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కందుకూరి రజినీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. హనుమకొండ గోపాల్‌పూర్ 56వ డివిజన్ కాంతయ్యనగర్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ సందర్భంగా డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ తాను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు అక్కసుతో, ఉద్దేశపూర్వకంగా చింపివేసి తొలగించారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కొనే సామర్థ్యం లేక ఇటీవల పార్టీలోకి వలస వచ్చిన కొందరు వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అన్నారు. మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ కోసం శ్రమిస్తున్న తమపై, స్వార్థంతో ఇటీవల చేరిన వలసవాదులు అరాచకాలకు దిగుతున్నారని విమర్శించారు. డబ్బు అహంకారంతో దళితులను రాజకీయంగా అణిచివేయాలని ప్రయత్నిస్తే, డివిజన్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దౌర్జన్యంగా ఫ్లెక్సీలు చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి రాజకీయ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు చెప్పారు. ఈ తరహా రెచ్చగొట్టే చర్యల వల్ల గోపాల్‌పూర్ ప్రాంతంలో శాంతిభద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు వెంటనే స్పందించి ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిన్నారపు రాజు, కందుకూరి మహేందర్, శ్రీనాథ్, కందుకూరి ప్రవీణ్, మహేష్, గొర్రె సతీష్, గిన్నారపు చందు, ఇమ్మడి కరాకర్, ఇమ్మడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 101 వ భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిరావే దినోత్సవం..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



దమ్మపేట మండల సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ 101 వ ఆవిరావే దినోత్సవం గణంగా నిర్వహించారు ఈ సందరరేగా పార్టీ జండాను కామ్రేడ్ యార్లగడ్డ ఈశ్వర్ రావు ఎగురవేశారు. ఈ సందరరేగా మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యార్లగడ్డ ఈశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్మునిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న నాగపూర్ పట్టణంలో ఆవిరవేంచి నాటినుండి నేటివరకు నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం, కార్మిక కర్షకుల కోసం నిరంతరం పోరాడుతూ కార్యక్రమాలు చేపడుతూ వెళుతుందని వివరించారు. అదేవిధంగా అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం లో పార్టీ నుంచి 56 మంది శాసనసభ్యులతో ప్రాతినిధ్యం వహించి కూడు, గూడు, గుడ్డ, మరియు దున్నేవాడికి భూమి కావాలని కార్మికులకు పనికి తగ్గట్టు వేతనంతోపాటు ఎనిమిది గంటలు రోజుకు పని ఉండాలని బ్యాంకులను జాతీయం చేయాలని ఉద్యమాలు చేశారని ,అదే విధంగా మండలం లో కూడా ఉద్యమ సూర్తితో పేదవారికి ఇళ్లు ,అన్యయం జరిగిన వారికి తోడు ఉండే పార్టీ కేవలం సీపీఐ అని ఈ సందరరేగా వారు గుర్తు చేశారు. అమరులు అయిన పలువురు నాయకులను గుర్తు చేసుకొని రాబోఏ రోజులలో కూడా వారి సూర్తి తో బడుగు బలహీన వర్గాల వారికి తోడుగా ఉండాలి అని పార్టీ ఆవిరావే దినోత్సవం రోజున అన్నారు. ఈ కార్యక్రమంలో కూకులకుంట సత్యనారాయణ,,యార్లగడ్డ మణికంఠ,బత్తుల సాయి,దొంగ లక్ష్మీనారాయణ,ఉమాకాంత్,నల్ల ప్రసాద్ జల్లిపల్లి ప్రసాద్,జాన్ బి,నక్క నాగమణి,క ృష? వేణి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

